రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 27 : ఓయూ దూర విద్యా కేంద్రమైన ప్రొ. జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ కోర్సు పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. ఈ కోర్సు మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే నెల 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30వ లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. బీసీఏ (సీబీసీఎస్), బీ ఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. వాటిని వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివేక్‌నగర్ శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా బుధవారం ఈవో దేవనాథం పర్యవేక్షణలో అభిషేకం, పూజలు చేశారు.

- చిక్కడపల్లి

వరదనీటి సమస్య పరిష్కారానికి కృషి

రూ. 40 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

ముషీరాబాద్, నవంబర్ 27 : ముషీరాబాద్ డివిజన్ జాంబవి నగర్ వద్ద వరద నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. బుధవారం ప్రేయర్ పవర్ చర్చి వద్ద బుధవారం రూ.40 లక్షల వ్యయంతో నాలా, రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షం కురిసిన ప్రతిసారి నాలా పొంగి ఇండ్లలోకి వరద నీరు వచ్చి స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాలా స్లాబుకు పగుళ్లు ఏర్పడటంతో వరద నీరు బయటకు వస్తుందన్నారు. నాలా విస్తరణ, స్లాబు నిర్మాణం, అనంతరం రోడ్డు నిర్మాణం చేపట్టడుతామని తెలిపారు. పనులు పూర్తయితే వరద నీటి సమస్య ఉండదన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పొరేటర్ ఎం.సుప్రియా నవీన్ గౌడ్, జీహెచ్ఎంసీ డీఈ సన్నీ, ఏఈ మురళి, బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహ, ఆకుల అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు నవీన్‌గౌడ్, బద్రి నారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

. ప్రేయర్ పవర్ చర్చి వద్ద నాలా అభివృద్ధి పనులు ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమస్యల పరిష్కారానికి కృషి..

ముషీరాబాద్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. బుధవారం ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ. 3.86 లక్షల వ్యయంతో చేపట్టనున్న లైటింగ్ సిస్టంను కార్పొరేటర్ ఎం.సుప్రియా నవీన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రీడాకారుల అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, సీహెచ్ వీరారెడ్డి, నవీన్‌గౌడ్, పరమేశ్వర్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

పద్మారావు గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న హెచ్ఎం మల్లికార్జున్

అడ్డగుట్ట, నవంబర్ 27 : ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. దూద్‌బావి ప్రాథమిక పాఠశాలకు సరైన దారి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని హెచ్ఎం మల్లికార్జున్ రెడ్డి బుధవారం పద్మారావును క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పద్మారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యావికాసానికి అంకితభావంతో పనిచేయాలని, పాఠశాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మెట్టుగూడ, సీతాఫల్‌మండి కార్పొరేటర్లు సునీత, హేమ పాల్గొన్నారు.

సీవరేజీ లైన్లు మార్చాలి

సికింద్రాబాద్ : సంజీవపురంలో సీవరేజీ లైన్లు మార్చాలని, కొత్తగా ఏర్పాటు చేసిన పవర్ బోరింగ్ పనిచేసేలా ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. తుల్జా భవానీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.జగదీశ్ నేతృత్వంలో సంఘం ప్రతినిధులు పద్మారావుగౌడ్‌ను బుధవారం సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. వీధిలో పవర్ బోరింగ్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే పవర్ బోరింగ్ పని చేసేలా ఏర్పాట్లు జరపాలని, డ్రైనేజ్ లైన్లు మార్చాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన పద్మారావు గౌడ్ వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పదవీ విరమణ వయసును పెంచండి

ప్రొ. బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఔటా నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 27: అన్ని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న అధ్యాపకుల పదవీ విరమణ వయసును పెంచాలని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డికి ఔటా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఔటా ప్రతినిధులు మాట్లాడుతూ.. యూజీసీ నిబంధనల మేరకు పదవీ విరమణ వయసును పెంచాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో సైతం పదవీ విరమణ వయసును పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసును గతంలో పెంచారని, కానీ వర్సిటీ అధ్యాపకులకు పెంచలేదని గుర్తు చేశారు. స్పందించిన ప్రొ. బాలకిష్టారెడ్డి సమస్యను సీఎంతో చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారని వివరించారు. కార్యక్రమంలో ఔటా ప్రతినిధులు ప్రొ. మనోహర్, ప్రొ. సురేందర్‌రెడ్డి, డాక్టర్ మురళీధర్‌రెడ్డి. పాల్గొన్నారు.

నేడు వయోధికుల మండలి

వ్యవస్థాపకులకు సన్మానం

అమీర్‌పేట్, నవంబర్ 27 : వయోధికులైన తమకు హక్కులున్నాయని, తమ సంక్షేమం ప్రాముఖ్యతతో కూడున్నదేనని చాటుతూ 2008లో 10 మంది సభ్యులతో ప్రారంభమైన ఎస్.ఆర్.నగర్ వయోధికుల మండలి సామాజిక సేవా కార్యక్రమాల్లో తనదైన శైలిలో దూసుకుపోతోంది. 16 ఏండ్ల క్రితం నవంబర్‌లో ప్రారంభమైన ఎస్.ఆర్. నగర్‌లోని వయోధికుల మండలి, వందలాది మంది కాలనీలు, బస్తీల్లో వయోధిక సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆదర్శంగా నిలిచింది. కాలక్రమంలో 10 నుంచి 140కి చేరింది. ఎస్.ఆర్.నగర్ వయోధికుల మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని సనత్‌నగర్ డివిజన్‌లోని బీకే గూడ, జెక్ కాలనీ, మోడల్ కాలనీ, నెహ్రూ నగర్‌తోసహా నియోజకవర్గం పరిధితో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో సంఘాలు నెలకొన్నాయి. ఎస్.ఆర్.నగర్ వయోధికుల మండలి ప్రస్తుత అధ్యక్షుడు భరత్ ప్రసాద్ దూబే, ప్రధాన కార్యదర్శి జె.క్రిష్ణదేవ్‌గౌడ్ నేతృత్వంలో 28న ఇప్పుడున్న ఐదుగురు వ్యవస్థాపకులను సన్మానించనున్నది. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా మండలి వ్యవస్థాపకులైన జె.బలరామకృష్ణమూర్తి, ఎన్. రాములు, ఎన్.ఎస్.సి. బోస్, డీవీఎస్ అవదాని, పి.నారాయణరెడ్డికు మండలి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సన్మానం ఉంటుందని మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీపీ దూబే, జె.క్రిష్ణదేవ్‌గౌడ్ తెలిపారు.

మీ ఆశీస్సులు కావాలి..



ముషీరాబాద్, నవంబర్ 27: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేశ్ ముదిరాజ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నగేశ్ ముదిరాజ్ జన్మదినం కావడంతో కేసీఆర్ కలిసి ఆశీస్సులను తీసుకున్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

హక్కుల సాధనకు ముందుకు సాగాలి

సమావేశంలో మాట్లాడుతున్న యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మాస్టర్ దయానంద్

చిక్కడపల్లి : బలహీన వర్గాల హక్కుల సాధనకు ముందుకు సాగాలని యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మాస్టర్ దయానంద్ అన్నారు. మాల మహానాడు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్మెట్ట మల్లేశ్ ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌నగర్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా యానంద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యునైటెడ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్ల కాశీనాథ్, నాయకులు మన్నె శ్రీ ధర్, దళిత హక్కుల రక్షణ సంఘం అధ్యక్షురాలు బొనగిరి మంగ, నాగెల్లి కృష్ణ, ఎన్. వెంకటేశ్, యాదగిరి రావు, నర్సింగ రావు, లక్ష్మణ్ రావు, రవీందర్, లోకేశ్, సదానంద్, శ్రీనివాస్, బల్వంత్, లక్ష్మణ్ రావు, రవీందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులు సామాన్యులకు అందాలి

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు మెల్కిసెదెక్

చిక్కడపల్లి, నవంబర్ 27: రాజ్యాంగం కల్పించిన హక్కులు సామాన్యులకు అందాలని క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం అధ్యక్షుడు మెల్కిసెదెక్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం ఆధ్వర్యంలో ' క్రైస్తవ, ఇతర అల్పసంఖ్యాక వర్గాల హక్కులు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంను నిర్వహించారు. మెల్కిసెదెక్ , ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పర్యవేక్షకులు డాక్టర్ ఎస్తర్ రాణి, సీపీఎం నాయకుడు ఎండీ అబ్బాస్, సీపీఐ నాయకుడు కె.ఏసురత్నం, ఇంటర్నేషనల్ లాయర్స్ అసోసియేషన్ అడ్వకేట్ సభ్యులు డాక్టర్ సోలోమన్ రాజు, పి.ఎస్.ఎస్.మూర్తి, ప్రొ. అన్వర్ ఖాన్ హాజరయ్యారు.



అయ్యప్ప స్వామి పడి పూజ

సీతాఫల్‌మండి, నవంబర్27: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో బుధవారం అయ్యప్ప స్వామి పడి పూజ కనుల పండువగా జరిగింది. కాలనీలోని అయ్యప్ప స్వాములు మోహన్ చారి, శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజలో లక్ష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు.

ఆయుష్‌ను సందర్శించిన బీఆర్‌కేఆర్ విద్యార్థులు

సైదాబాద్ : సైదాబాద్ డివిజన్ గడ్డి అన్నారంలోని ఆయుర్వేద పరంపర సంస్థను బుధవారం డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు సందర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జ్ఞానేశ్వరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ విశ్వనాథన్ పర్యవేక్షణలో ప్రథమ సంవత్సరం ఆయుర్వేద విద్యార్థులు ఆయూష్‌ను పరిశీలించారు. ఆయూష్ సంస్థల పనితీరు, గ్రంథాలయంలోని పురాతన, సంగ్రహాలయంలోని తాళపత్ర గ్రంథాలు, వైద్య చికిత్స, చరిత్రకు సంబంధించిన విషయాలను ఆయూష్ పరిశోధన అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అశ్వాక్ మహ్మద్, వైరముత్తు, మురళీ మనోహర్ విద్యార్థులకు వివరించారు.

జలమండలి ఓటీఎస్‌కు మూడు రోజులే గడువు

జూబ్లీహిల్స్ : నీటి బిల్లులు చెల్లించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేసిన వారికి అసలుకంటే వడ్డీల మోతే ఎక్కువవుతుంది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు వడ్డీల భారంతో అసలుకే ఎసరు పెడుతున్నారు. మొండి బకాయిదారుల నుంచి నీటి బిల్లులు వసూలు చేసేందుకు 100 శాతం వడ్డీ మాఫీతో జలమండలి వన్ టైం సెటిల్‌మెంట్ ఆఫర్‌ను ప్రకటించింది. అక్టోబర్‌లో అందుబాటులోకి వచ్చిన ఈ పథకాన్ని వినియోగదారులు 100 శాతం సద్వినియోగం చేసుకునేలా నవంబర్ 30వరకు గడువు పొడిగించారు. కాగా జలమండలి వినియోగదారులు పెం డింగ్ నీటి బిల్లుల బకాయిలు చెల్లించేందుకు అమలుచేస్తున్న ఓటీఎస్ పథకానికి మరో మూడు రోజులే గడువు వుంది. ఈ అవకాశా న్ని అందిపుచ్చుకుని పాత బకాయిలు చెల్లించాలని అధికారులు కోరుతున్నారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని సద్వి నియోగం చేసుకుని పాత బకాయిలు వెంటనే చెల్లించాలని జలమండలి జీఎం ఎస్.హరిశంకర్ కోరారు. ఈ ఆఫర్ గడువు ఈనెలాఖరు వరకు పొడిగించినందున నీటి బిల్లుల బకాయిలు చెల్లించి 100 శాతం వడ్డీ మాఫీ పొం దాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు స్థానిక జలమండలి కార్యాలయాలతో పాటు 155313 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

సికింద్రాబాద్ : హామీలను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను మర్చి పోయిందని తెలంగాణ ఉద్యమకారులు ఎద్దేవా చేశారు. నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు బయలుదేరి వెళ్లారు. అక్కడి (కరీంనగర్) నుంచి సిరిసిల్ల వరకు పాదయాత్ర చేపట్టినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్‌కుమార్ బుధవారం తెలిపారు. హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం వద్ద 1969 ఉద్యమకారులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ముందుగా అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. నేడు(గురువారం) సిరిసిల్ల నుంచి వేములవాడ రాజన్న ఆలయం వరకు మహా సంకల్ప పాదయాత్రను చేపటినట్లు తెలిపారు. పాదయాత్రలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు , భూపాల్, జగన్, గుండు దయానంద్(గంగపుత్ర), జానకి పాల్గొన్నారు.



హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం వద్ద 1969 ఉద్యమకారులు

ఓయూఆర్ట్స్ కళాశాలలోని వివిధ విభాగాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్.ఎల్. మూర్తి, రవినాయక్, మల్సూర్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

- ఉస్మానియా యూనివర్సిటీ

అలరించిన భక్తిగీతాల విభావరి

ముషీరాబాద్, నవంబర్ 27: రాగరాగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో స్వర జగన్నాథం పేరిట నిర్వహించిన కార్తిక మాస భక్తి గీతాల విభావరి ఆకట్టుకున్నది. గాయకులు ఎం.వి. రమణకుమారి, స్వర్ణ, విజయకుమార్, ఖాసీం, ప్రభాకర్ రావు, కమలాకర్, వేణుగోపాలాచారి, ఉదయ్‌కిరణ్ భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారులను సన్మానించారు. రాగరాగిణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు ఎం.వి. రమణకుమారి, ప్రధాన కార్యదర్శి ఎం.వి. సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

నృత్యకారులకు సర్టిఫికెట్లు..

చిక్కడపల్లి, నవంబర్ 27 : శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ , శ్రీ రాఘవ కూచిపూడి నాట్య సంగీత కళానికేతన్ ఆధ్వర్యంలో శ్రీ శృంగేరి శంకర మఠం సౌజన్యంతో కె.సాయి శ్రావ్య శిష్యుల కూచిపూడి ప్రదర్శన ఆకట్టుకున్నది. ముఖ్య అతిథిగా కనకదుర్గ నృత్య విభావరి అధ్యక్షుడు లయన్ నిర్మల ప్రభాకర్, కిన్నెర్ కార్యదర్శి మద్దాళి రఘురామ్, సామాజికవేత్త డాక్టర్ లక్కరాజు నిర్మల హాజరయ్యారు. నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. యువ కళావాహిన అధ్యక్షురాలు లంక లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి, కన్వీనర్ రఘుశ్రీ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బాసటగా..

మారేడ్‌పల్లి, నవంబర్ 27: తిరుమల తిరుపతి దర్శనం చేసుకోలేని వారికి చుక్కాల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ చేయూతను అందిస్తుందని ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వేణు చుక్కాల తెలిపారు. నగర వ్యాప్తంగా 400 మంది దివ్యాంగులు, వృద్ధులను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైల్లో సొంత ఖర్చులతో తిరుపతికి తీసుకెళ్లారు. ఫౌండర్ చైర్మన్ వేణు మాట్లాడుతూ...1996లో తాను ఒక్కడినే తిరుపతికి వెళ్లానని, అనంతరం స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను తీసుకెళ్లేవాడినని చెప్పారు. ఆయనతతో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్ ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Smt. Rampally Naresh,S/o. Rampally Upender, Aged 34 years, Occ: business, R/o.H.No.1-2-419/2,Domalaguda, Hyderabad, Telangana -500 029 was in the custody of all the original documents (i.e Original Registered Sale Deed No.33 of 2001 Dated 05 -01-2001 , Registered in the office of S.RO., Chikkadpally) relating to her All that Residential flat No.301, bearing Separate No.1-2-412/301 (PTIN No 1090118310) on Second floor of Multistoried Complex known as" Excel Tulips " with super built -up area of 2000 Square feet (including Common area and one car parking in the cellar floor) together with undivided shere of land 77 .Sq.yds or 64.37Sq.mts(out of total 923.77 Sq.yds) in the premises bearing Municipal No 1-2-412/18, situated at Gagan Mahal colony, Domalaguda, Hyderabad, Telangana - 500029 and bounded by: North: Stairs, lobby & lift, South: Open to sky,East: Road, West: open to sky on the my client has been lost/missing by her while Burglary at home from her Residence to 1-2-419/2, Domalaguda ,Hyderabad on 30-12-2021 and to that effect my client also made a complaint before chikkadpally police station officials.
If any person or person(s) who came across the custody of the saidOriginal Registered Sale Deed No.33 of 2001 Dated 05-01-2001 Registered in the office of S.RO., Chikkadpally,(containing Cover) be pleased to hand-over to the undersigned or to my client.
Sd/- **K.Venkataiah,** Advocate
Cell : : 8106284837 #4-70/2, Flat No.203, Pruthvi Complex, Habsiguda , Hyderabad Telangana -07
Dated: 27-11-2024